పుస్తకపరిచయం

ఇంటర్మీడియట్ - జంతుశాస్త్రము

(ప్రథమ భాగము)

(రచయితలు: శ్రీ వి. జగన్నాథరావు, బి. హెచ్. వి. సీతారామస్వామి, జి. కోనేటిరావు ప్రచురణ: తెలుగు అకాడమీ, హైదరాబాదు. 1/8 డిమ్మి, 384 పేజీలు: వెల రు.6—00).

పి. యు. సి. స్థానంలో రెండేళ్ల ఇంటర్మీడియట్ ప్రవేశపెట్టి తెలుగు బోధన భాషగా ఆమోదించడంతో, విద్యాబోధనకు అనువుగా తెలుగులో పాఠ్యగ్రంథాలను ప్రచురించడం ఆవశ్యకమైనది.

అందుకుగాను తెలుగు అకాడమీ వారు శాస్త్ర గ్రంథరచనకు ఆవశ్యకమైన పారిభాషిక పదాలను పరికల్పించడం, రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయములనుండి అనుభవజ్ఞులైన రచయితలను, నేర్పరులయిన సంపాదకులను ఎన్నుకొని— వారి సలహాసంప్రదించి లప్పినవే, పాఠ్యగ్రంథాలను తయారుచేసి, తెలుగుభాషలో ప్రచురించడం జరిగింది. ఇది ఎంతో ప్రశంసనీయం.

1965 లో నియమించిన లక్ష్మీకాంతం సంఘంవారు గ్రాంథిక, వ్యవహారిక వివాదాల మీద తర్జన భర్జనలుచేసి ఉభయపక్షాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయమొకటి చేసి యున్నారు, తెలుగు మొదటి భాషగా చదివే విద్యార్థులు సాహిత్యము విధిగా నేర్చుకొన వలసినప్పుడు గ్రాంథిక భాషలో ఉన్న గ్రంథాలనే చదువుతారని, ఇతరసందర్భాలలో అంటే శాస్త్రగ్రంథ పఠనకు — శిష్ట వ్యావహారిక రచనలనే చదువుతారని సైనంఘం వారుచేసిన సూచనను ప్రభుత్వం అంగీకరించినది. గ్రేస్ సంఘంకూడా ఈ నిర్ణయాన్ని ఆమోదించినది. కాబట్టి శిష్టవ్యావహారిక భాషలో నువ్వట్లయితే అర్థంచేసుకోవడానికి వీలుగావుంటుంది. ఇలా శిష్టవ్యావహారికంలో శాస్త్రగ్రంథాలు రచించడం ముదావహం.

"సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ కమిషన్" వారు తయారుచేయించిన పారిభాషిక పదపట్టికలలోను, జాతీయంచేసిన పాఠ్యగ్రంథాలలోను తద్భిన్న ప్రామాణిక రచనలలోను లభ్యమైన పారిభాషిక పదాలన్నిటిని, సాధ్యమయినంతవరకు సంపాదించి ఆకాడమీ క్రోడీకరించింది. గ్రంథాలలో తెలుగు మాటలను వాడినపుడు, అంతర్జాతీయ పర్యాయపదములను కుండలీకరణాలలో పేర్కొన్నారు. ఇదిచాలా సముచితమైనపద్ధతి. అయితే పారిభాషిక పదపట్టికను, ప్రతిభాగము లోను జోడించినట్లయితే యింకా ప్రయోజనాత్మకంగా వుండేది.

పోతే ఈ గ్రంథంలో వాడినటువంటి క్రియాపదాలు మాత్రం చాలా ఎబ్బెట్టుగా ఉన్నాయి. కొన్నిచోట్ల వివరణ స్పష్టంగా లేదు. ఆమీబా "ఆహారము — జీర్ణక్రియ" అనుభాగమునందు మిథ్యాపదములతో వివరణ ఆహారమును గ్రహిస్తుందో స్పష్టంగా పేర్కొనలేదు. "కొత్తగా ఏర్పడ్డ ఆహార వ్యాక్యుయోల్‌లు అమ్లలక్షణాలతో ఉంటాయి. ఆమ్లాలు సజీవపదార్థాన్ని చంపుతాయి, తరువాత క్టారలక్షణాలున్న జీర్ణరసాన్ని ఉత్పత్తి చేసి ఆహారాన్ని జీర్ణించుకొంటాయి" అని వ్రాయబడివుంది. కాని ఆమ్లములని (H.C.L.) క్టార ధర్మాలున్నవిసాలు, ఎంజైమ్లు ఉత్పత్తి చేసి ఆహారపు వ్యాక్యుయోల్‌తోనే పనిచేయుతవి.

235 పేజీలో ఆహారవాహంలో మొదటి భాగము "అన్నకుహరము" నోరు దీనిలోకి తెరుచుకొంటుంది. వాళిక 'నోటి కుహరంలో" ఉంటుంది అని వ్రాయబడినది. కాని ఆపై రెండుభాగములు ఒకటే అనడం మూలాన, ఏదో ఒకపదమునే వాడుట మంచిది.

మొత్తంమీద అకాడమీ వారికిదే తొలి గ్రంథ ప్రచురణ అయినప్పటికీ, ఎక్కువ లోపాలు లేకుండా ఈ గ్రంథాన్ని సర్వాంగ సుందరముగా తీర్చిదిద్దుట ఎంతోముదావహం.

—పి. ప్రభాకరరావు

జ్ఞానామృతసారము

(రచయిత: కొలా సోమానరసు శాస్త్రి, డిమ్మి 1/8, పుటలు: 283. (సుబ్బయ్య తెలుపలేదు), ప్రాప్తి స్థానము: రచయిత, 10 పద్మానగర్, సికింద్రాబాద్—25)

సుఖము 'హితకము', 'ఆత్మిష్మికము', 'క్షేత్రవ్యము' అని మూడు విధాలు. మొదటిది భూలోకంలోనూ, రెండు ది స్వర్గలోకంలోనూ లభిస్తుంది. మోక్ష ప్రాప్తే మూడవది. ఇది పరమసుఖం. మొదటి రెండూ అశాశ్వతం. వాటి పర్యవసానం దుఃఖమే. కనుక, మానవుడు కోరతగినది శాశ్వతమైన మోక్ష సుఖం ఒక్కటే. మొదటి రెండూ నిత్యమైనవి కావు. కనుక అవి మాయ అనీ, భ్రాంతి అనీ తెలిసికొనే సుజ్ఞానాన్ని పొంది మానవుడు మోక్షగామి. దీనికి సాధన అవసరం. ఇందుకని శ్రుతియుక్త్యనుభవానుసారంగానూ, విద్వాంసులకే కాని, అందరికీ సుబోధకంగానూ, మోక్షకాంక్షావతులైన ముముక్షువులకు బాగా వుపయోగకరంగానూ ఈ గ్రంథం వ్రాయబడ్డది. ఎన్నెన్నో ఉదాహరణలను పొందుపరచి, సాంకేతిక పదాలు వాడినప్పుడల్లా వాటి అర్థాన్ని చర్చిత చర్వణం—అని అనుకోకుండా వివరించి పునరుక్తిని దోషంగా పరిగణించడం మాని, ఎంతో ఓపికతో, వివేచనతో ఈ గ్రంథ రచయిత పరిశ్రమించారు.

ఈ పుస్తకంలోని సిద్ధాంత విషయాలను గురించి అచోటకు కొన్నిచోట్లగా చాలా గ్రంథాలు రచించారు. అవి రెండు రకాలు. మొదటి రకంలో చేరినవి సామాన్య పాండిత్యం కల వారికి అర్థం కావు. అసలు కొందరికుడు కూడా పడవు. రెండో రకంలో చేరినవి చదవడానికి బాగానే వుంటాయి, అర్థం అవుతాయి, కొంత చిత్త శాంతిని కూడా ప్రసాదిస్తాయి. కాని, మోక్ష సాధనకు అత్యగత్యం అయిన సాధనాభ్యాసాలకు ప్రాముఖ్యం ఇవ్వకుండా దాటిస్తాయి. ఎంధుచేతనంటే ఈ కాలవ్యవధిలోనే మానవుడు శ్రమపడకుండా మోక్షం తనకు లభించాలి— అని వాంఛిస్తున్నాడు గనుక.

మానవ జన్మ దుర్లభం. ఈనాడు లభ్యమైన మానవజన్మ ఈ జీవికి మళ్లీ ఏనాటికి లభ్యం అవుతుందో! అసలు, మళ్లీ లభ్యంఅవుతుందో, కానే కాదో! ఇలాంటప్పుడు, నేటి మానవ జన్మను సద్వినియోగం చేసుకోకుండా అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకోడం విచారకరం. పైన పేర్కొన్న రెండురకాల పుస్తకాల వల్లా ముక్తి కావాలి— అని కోరే అనేకవేల మందికి జ్ఞానసారం అందని ప్రస్తుత కాలపు దుస్థితి ఈ గ్రంథ రచయితకు మనోవేదన కలిగించి, తాను స్వానుభవాగానికై వ్రాసుకొన్న విషయాలను అందరికీ లభించజెయ్యాలనే ఆరాటంగా పరిణమించి ఈగ్రంథ ప్రచురణకు దారితీసింది. శీఘ్రకూడా, ఈ లక్ష్యానికి తగినట్లు సులభంగానూ, సరళంగానూ అనగూడి, విశేషంగా కాకపోయినా కొంతైనా పాండిత్యం కలవారికి ఆస్వాదనీయమైనట్లు లాగున నడిచింది. ఈవిధంగా ముముక్షువులైన జిజ్ఞాసులకు అందజేయడానికి జ్ఞాన సాధన సారాన్ని సమగ్రంగా 154 పుటలలో బోధించి రచయిత కృతకృత్యులయారు. కొంతైనా పాండిత్యం సంపాదిస్తే చాలు, ఏకైవ నాథునే, ఈ గ్రంథాన్ని జాగ్రత్తగా చదివితే బోధపడుచుకోగలరు.

అద్వైత సిద్ధాంతాన్ని యిలా వివరించడమే 'ఈ రచనోద్దేశం. అంతేకాని, ఆధునిక కాలపు సైన్సు దృష్టాన్త గాని, ఇతర సైద్ధాంతిక సిద్ధాంతాల దృష్టాన్త గాని, అద్వైత సిద్ధాంతం యొక్క విశిష్టతను నిరూపించడం ఈ రచనోద్దేశం కాదు. అద్వైత సిద్ధాంత రీత్యా సాధన మార్గాన్ని వివరించడమే ఈ రచనము యొక్క ధ్యేయం.

ఆత్మానాత్మకం, తతస్తోత్రం, ఆత్మాత్మకం, విదాకాశస్తోత్రం—అనే వాటిలో పేటు విశ్వస్వరూపాసన సంధాన, ప్రపంచ జీవకారణాసన సంధాన, జ్ఞానస్వరూప, చిదాత్మాసన సంధాన, ఆత్మాసన సంధాన, జ్ఞానాసనసంధాన, పరమాత్మ స్వరూప, గీతా, పదసాలు కూడా విస్తృత తాత్పర్య సహితంగా ఈ గ్రంథంలోని పరి 119 పుటలలో వివరీకృతం అయిన ఈ గ్రంథారంభంలో రచయిత యొక్క ఫోటో, తరువాత వారి జనకులూ, బ్రహ్మ విద్యాగురువూ అయిన సూర్యనారాయణరావు గారి ఫోటో సాధక స్వరూపంలో ముద్రితమై విరజిల్లుతున్నాయి.

ఈ గ్రంథానికి ధర ఎంతో తెలుపలేదు. ఈవిధంగా కూడా ఇది అమూల్యమే. కనుక, యథార్థ మోక్ష సాధకులకు తలా ఒక ప్రతిని ఈ రచయిత ఉచితంగా ఈయదలచినట్లు వూహించవలసి వుంటుంది.

— పేకుమళ్ళ రామచంద్రరావు.

మనలో మాట

శ్రీమతి పి. సత్యవతి

"బ్రిటన్‌లో ఇప్పుడు విడాకు తీసుకోడం సులభం చేశారట. విన్నావా?" అంటూ పేపర్ చేత్తో పుచ్చుకుని అలాగే వచ్చేసింది స్నేహితురాలు.

"అయితే నువ్వు బ్రిటన్ వెళ్లి వుండిపోతావా?" అన్నాను.

"నీ — నీ — నోరు పాడు పాస్తం నువ్వూనూ" అని విసుక్కుని కుర్చీలో కూర్చుంది. ఆవిడ కుర్చీలో కూర్చుంటే అందులోనే అతుక్కుపోతుంది — మాయింగ్ గమ్‌లాగ ఆవిడ సంబంధ సిణ ఎంతసేపటికీ పూర్తవదు — రబ్బర్ సాగినట్లు సాగుతుంది — రుచిపచీ లేకుండా —

"నాకివ్వాళ, టోలెడు పనుంది — అది వారం కదూ?" అన్నాను.

"నేనేం నీయింట్లో తిష్ట వేయడానికి రాలేదు. ఈ వార్త చెప్పిపోదామ నొచ్చాను"— మూతి ముడిచింది.

"చెప్పావుగా—"

"అవునా — దీన్ని గురించి నీ అభిప్రాయం ఏమిటో చెబుతావనీ —"

"బావుంది. ఇల్లాంటివి ఇండియాలో జరిగితే గదా మనకి ఆలోచించే పని — ఇప్పుడు మన కెందుకు?" అన్నాను.

"అయితే నీ ఇల్లూ వాకిలీ నీ సంసారం పిల్లలూ తప్ప నీకు ప్రపంచం గొడవ పట్టన్ని మాట—"

"ఎస్సుతం పట్టు— "

నా మొండితనానికి ఆవిడకి పళ్లుమండింది. పేపర్ నా మొహంమీద వేసి "చదువు ముందు" అంది.

"పేపరు — నేను ఈ క్షణంలో చదవను. తీరిగ్గా కూర్చుని మధ్యాహ్నం చదువుతాను."

"నీకు బొత్తిగా మేనర్సు లేవు."

"థాంక్యూ — వెరీమచ్." అని పేపరు ఆవిడ వళ్లో పడేశాను.

"ఈ విడాకుల గొడవ నాకేం వచ్చలేదు." అన్నది స్నేహితురాలు.

"అయితే నువ్వు ఇన్నరు — ఇంక ఆలోచన ఎందుకు?"

"అదికాదే బాబూ. విడాకులు ఇచ్చుకోడం అనేది కూరగాయలు కొనుక్కోడం లాగ అంత సులభం అయిపోతే ఇహ ప్రేమలూ బంధాలూ అనేవి ఎక్కడుంటవి? నైతిక విలువలు పడిపోవూ?" అని కళ్లు పెద్దవిచేసి దీర్ఘంతీసింది.

"అయితే నైతిక విలువ అనేవి విడాకుల వల్లనే పడిపోతా యనా నువ్వు చెప్పేది?" అన్నాను.

"ఇది కూడా ఒక కారణం కదా!"

"ఇష్టం లేకుండా కలసి బ్రతకడం కన్న విడాకులు పుచ్చుకోడం మంచిది కదా ? " అన్నాను.

"ఇష్టం ఎందుకు వుండదు? ఇష్టం, అయిష్టం అనేది మన నమ్మకాలమీద ఆధారపడి వుంటుంది. కట్టుకున్న పుణ్యానికి ఆవిడతోనే జీవితం గడపాలని నమ్మితే భార్యమీద అయిష్టం ఎందుకు ఏర్పడుతుంది? అల్లాగే స్త్రీకి భర్తమీద ఎందుకు ఏర్పడుతుంది?" అని నిగ్గదీసింది స్నేహితురాలు.

"నమ్మకాలు వేరు, — పరిస్థితులు వేరు. అనుభూతులు వేరు — పరిస్థితుల ప్రభావం వలన నమ్మకాలు సడలవచ్చు. ఇష్టాలు యిష్టాలు మారవచ్చు. మనస్సు అనేది యంత్రం లాగ ఎప్పుడూ ఒకే విధంగా పని చెయ్యదు — రకరకాలుగా ఆలోచిస్తుంది. కాబట్టి జీవితాంతం భార్యా భర్తలమధ్య 'యిష్టం' అనేది సడలకుండా వుండడం కష్టం" అన్నాను. ఆమాటలకి స్నేహితురాలికి వళ్లు మండిపోయింది.

"అయితే నగలూ పీరలూ మార్చినట్లు భర్తలనీ, భార్యలనీ మార్చాలనా నీ ఉద్దేశ్యం?" అని కళ్లెర్రజేసింది.

"మార్చాలని కాదు నేను చెప్పడం. అభిప్రాయాలు కలవనప్పుడు, సామరస్యం లేనప్పుడు విడాకులు పుచ్చుకోడం మంచిది అంటున్నాను" అన్నాను.

"మన దేశంలో స్త్రీ పురుషుల కన్న విదేశాలో వాళ్లకి చిత్త చాంచల్యం ఎక్కువ" అన్నది స్నేహితురాలు.

"చిత్త చాంచల్యం అనేది ఆడా మగా వస్తువులను బట్టి వాళ్ల ఇన్‌స్టింక్ట్స్‌బట్టి వుంటుంది కానీ, దానికి ఇండియా, బ్రిటన్ అని తేడా వుండదు. కాకపోతే మన దేశంలో స్త్రీలు ఆర్థికంగా స్వతంత్రులు కారు కనుక తామే విడాకులు కోరే స్థితికి రాలేదు. అదీ కాక ఒకసారి వివాహం అయి విడాకులు పుచ్చుకున్న స్త్రీని మళ్లీ పెళ్లి చేసుకోడానికి మన దేశంలో పురుషులు సాహసించరు. మనకి వ్యక్తి సంక్షేమం కన్న సంఘ వ్యవస్థమీద కదా ఎక్కువ నమ్మకం?" అన్నాను.

"అయితే అవకాశం వుంటే మన దేశంలో కూడా విరివిగా విడాకులు యివ్వ వచ్చునని నీ సంహనా?"

"విదేశాల్లో అవకాశా లున్నాయి కనుక వినియోగించు కుంటున్నారు. మనకి వుంటే మనవాళ్లూ వినియోగించు కుంటారు. మద్య నిషేధం పోయాక త్రాగేవాళ్ల సంఖ్య ఎక్కువైనట్లు."

"చట్టరీత్యా అవకాశం వుంటే భర్తమీద అయిష్టం కలుగగానే భార్యా, భార్యమీద అయిష్టం కలుగగానే భర్తా విడాకులిచ్చుకుని క్రొత్త జీవితం ప్రారంభించాలని నీ విలువైన సలహా కాబోలు. చాలా బావుందమ్మా — ఇక నేను వెళ్లొస్తాను" అని కుర్చీలో నుంచి లేచి శాపం పెడుతున్నట్లు తీక్షణంగా చూసింది స్నేహితురాలు.

నేను నవ్వాను.

"ఎక్కడో ఎవరో విడాకు తీసుకుంటే మనిద్దరం పోట్లాడుకోడం అవసరం. కూర్చో! కాఫీ త్రాగుదువుగాని." అని భుజంమీద చెయ్యి వేశాను.

"భర్తలు ఎంత అమానుషంగా ప్రవర్తించినా, ఎంత స్వార్థంగా ప్రవర్తించినా, నోరెత్తకుండా బ్రతికే స్త్రీలు మన దేశంలో చాలా మంది వున్నారు. కారణం ఏమిటో తెలుసా? సంఘంలో భద్రతకోసం. మనకి మానవతా దృష్టి కన్న సిద్ధాంతాల మీద గౌరవం ఎక్కువేమో అనిపిస్తుంది. భర్త ప్రవర్తన ఎలా వున్నా సహించి అతనితోనే జీవితం వెళ్లదీయడం సుఖం అనే నమ్మకం భారత స్త్రీల రక్తంలో జీర్ణమై పోయింది. పిల్లల భవిష్యత్తుకన్న ఆమెకి తన సుఖంమీద ఆసక్తి తక్కువ. ఈ కారణాల వలన మన దేశంలో వెళ్లిళ్లు నిలబడుతున్నాయి. భర్త వదిలివేసిన స్త్రీకి సానుభూతి చూపించడం ఇంకా పూర్తిగా నేర్చుకోలేని సంఘంలో, స్త్రీ విడాకులు తనకి తానే కోరడం అనేది సాహసంగా భావిస్తుంది.

కుటుంబ వ్యవస్థమీదా, సాంఘిక మర్యాదల మీదా, సంఘంలో గౌరవ ప్రతిపత్తుల మీదా ఎక్కువ నమ్మకం వున్న భారతీయ పురుషుడు కూడా విడాకులు యివ్వడానికి త్వర పడడు. వేళకి వంటా వార్పూ చూస్తూ, పిల్లల్ని చూసుకుంటూ, తన అంద చందాలు, బయట తన పేరు ప్రతిష్ఠలూ, కన్న ఇంటికి అంకితమైపోయే భార్యమీదే అతనికి గౌరవం ఎక్కువ. కాబట్టి మన దేశంలో విడాకుల కేసులు అంత ఎక్కువగా లేవు — వప్పుకుంటావా?" అన్నాను.

స్నేహితురాలు కాఫీ త్రాగుతూ కూర్చుంది.

"కాలం మారుతూ వుంటుంది. విలువలు తారుమా రవుతూ వుంటాయి. నిన్నటి విడ్డూరం, నేడు మామూలు కావచ్చు. నిన్న నిషేధించబడ్డది నేడు అవలులోకి రావచ్చు. అల్లాగే కాలానుగుణంగా చట్టాలు మారుతూ వుంటాయి. నాగరికత పెరుగుతూంది. వస్తుతులు, ఎవరి సంస్కారాన్ని బట్టి, ఎవరి ఆలోచనని బట్టి వారు ప్రవర్తిస్తారు— అంటే—విడాకులు తప్పా కాదా అని అడగడం తప్పు. వారి పరిస్థితిని బట్టి అవసరం కావచ్చు. కాకపోవచ్చు. ఇందులో నైతిక విలువలు పడిపోతున్నాయని మనం అనుకోనక్కర్లేదు" అన్నాను నేను.

"ఇల్లాగే చెబుతూ వుండు. నిన్ను తిడుతూ ఎవరో వ్యాసం వ్రాసేస్తారు" అన్నది స్నేహితురాలు.

"అది వాళ్ల సంస్కారాన్నిబట్టి వుంటుంది. ఏది ఏమైనా అనురాగం, అనుబంధం, ప్రేమ, సానుభూతి — ఇవన్నీ వేరు —ఆత్మవంచన వేరు. ఆ సంగతి వప్పుకోవాలి ఏమంటావ్?" అన్నాను.

"ఇంటికి వెడుతున్నాను. వంటకి ఆలస్యం అయిపోతే —"

"మీవారు విడాకు తీస్తారేమో" అని నవ్వాను.

"ఆ భయం నాకేం లేదు. ఆయనిచ్చినా నేను వప్పుకోవద్దూ — వస్తా మరి" అంటూ వెళ్లిపోయింది.

ఈమధ్యనే బ్రిటన్‌లో ఎంతమంది విడాకులు పుచ్చుకున్నారో, కొత్త చట్టం ప్రకారం— అనుకుంటే నవ్వొచ్చింది. జీవితం చాలా తమాషాగా మారిపోయింది. ఏంచేస్తాం ? ?

స్త్రీలు - సమాజము

ఇంటి పనులలో భర్త సహాయం

జొన్నలగడ్డ లలితాదేవి

ఆరేళ్లయిన తర్వాత అకస్మాత్తుగా కనిపించింది మా శ్యామల బజారులో. కుశలప్రశ్నలయ్యాక నా తోటలనీ ఇంటికి వచ్చింది. దారి పొడుగునా పాత దోస్తులందరినీ పేరుపేరునా గుర్తుచేసుకుంటూ, వారందర్ని గురించీ కబుర్లు చెప్పుకుంటూ ఇంటికి వచ్చాము.

తర్వాత 'నీ సంసారం ఎలావుందిశ్శ్శనా?" అన్నాను. అంతవరకూ ఉత్సాహంగా, సరదాగా వున్న ఆమెముఖం వెంటనే మేఘావృతమైనట్లనిపించింది.

"ఏంచెప్పను? మా కోవారు ఉత్తరధ్రువంలోనూ, నేను దక్షిణధ్రువంలోనూ వున్నాం. ఆఫీసు రికార్డు పుస్తకాలు, పత్రికలు తప్ప నా ఆహారపేటు ఆయనకీ. అదేం మనిషో కాని, ఆఫీసుకు వెళ్లేవరకూ పత్రికలు— తిరిగి రాగానే కాఫీతోపాటు మళ్లీ పుస్తకాలు, పత్రికలు సిగరెట్లు, ఓ మాటా మంతీలేదు. ఓ పికార్నాలేవు, సినిమాలులేవు. కనీసం కబుర్లు చెప్పుకునేదుకైనా లేదు. మా పొరిగింటివాళ్లన్నారు. నువ్వు చూడలేదుగాని చిలకగోరింకలంటే వాళ్లు!" అంది.

"ఇంతకీ మీశ్రీవారి సాహిత్యభిలాష, కాలక్షేపానికో, జనరల్‌నాలెడ్జి ఇంప్రూవ్, చేసుకోడానికో చదువుకోడం నీకిష్టంలేదు అంతేనా!" అన్నాను నవ్వుతూ.

"ఆయన నాలెడ్జి కేం లోటుంటుంది. బోలెడు తెలివితేటలున్నాయి. ఎలాటివాళ్లనైనా కబుర్లతో బుట్టలో పెడతారు. బయటందరి తోటీ నవ్వుతూ బాగానే కేరింతలు కొడతారు. ఒక్కసారింట్లోనే నా మొహం చూసేసరికి ఎక్కడలేని పత్రికా వ్యాసంగమూను.

"రామరామ! ఏం చెప్పను శేస్తూనే కాఫీ అయిందా,నీళ్లుకాగాయా—అంటూనే మొదలు పెడతారు. వధ్యలో పావ ఏడిస్తే, "దాన్నలా ఏడిపిస్తావేం?" అంటూ కస్సుమంటూ చిందులు తొక్కుతారు.

"ఏడ్చే పిల్లని సముదాయించలేరు. పేడి నీళ్లతోడ్‌కొని నీళ్లపోసుకు రాలేరు. సబ్బు, తువ్వాలు దగ్గిర్చింది అందించాలి. వేళకి ఏ పనీ ముట్టరు. ఎందుకులే చెప్పుకోవడంవలికి విసుగెత్తిపోయింది. సంసారమంటేనూ, ఇల్లంటేనూ మీ ఆయనకూడా యింతేనా?" అంటూ తన ఆవర్ణశోపన్యాసాన్ని ఆపింది.

బాగానే వుంది. ఇంటిపనులలో భార్యకు సాయపడ్డం పత్నిమీ దేశాల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. అక్కడ రాత్రి భోజనాలు కాగానే పిల్లలున్న సంసారమైతే వంతులు వేసుకునే ఒకరు డిషెస్ కడుగుతారు. ఒకరు డైనింగ్ టేబుల్ క్లీన్ చేస్తారు. పిల్లలు లేకపోతే భర్తే ఈ పనుల్లో సాయపడి— ఆతర్వాత సరదాగా ఏ సినిమాకో, ఓపేరాకో వెడతారు.

మనదేశంలో మాత్రం తేరా, కంట్రోల్ ఇల్లాలికి చేదోడు వాదోడుగా వుండే భర్తలు !

అసలు సామాన్యంగా తల్లిదండ్రులు చిన్న తనంనుంచీ ఆడపిల్లకి బట్టినట్లు ఇంటిపనులలో శిక్షణ మొదట్లో కివ్వరు. పెళ్ళయ్యాక భర్తని చేపించి క్యారియర్ పీల్స్‌పై ఆధారపడకుండా అన్నాయికి పంటా—వార్పూ నేర్పిస్తారు. ఎక్కడో తప్ప మగపిల్లలు ఆ పనీ, ఈ పనీ అందుకోవడం చాలాతక్కువే! మా యింటి విషయమే తీసుకో—అయిదేళ్లమాలేశ ఇంట్లోవున్న కాసేపూ ఇంగ్లీషుపద్యాలు, అంకెలు వగైరాలన్నీ వల్లించడం తప్పితే భోజనాల సమయంలో కనీసం గ్లాసెడు నీళ్ల యినా మంచుకోదు. ఓ పని చేయాలన్నా కరికెకూడా తక్కువే! అదే మా వాడాడపిల్ల వాడ్నైనా మా రాజా కంచం, గ్లాసులన్నీ తెచ్చి ఎవరివి వారికి పెడతాడు. ఆఫీసుకెళ్లేవాళ్ల సాన్నగార్కి, జోళ్లు తెచ్చి అందిస్తాడు.

ఇన్నీ చేయుమని నే నెప్పుడూ చెప్పను. సహాయం చెయ్యాలి అన్నబుద్ధి స్వతహాగా చిన్నతనంనుంచే వుండా లనుకుంటాను. నన్నుడిగితే,

నువ్వు మీ ఆయన ఇంటిపనులు చేయకపోతే బాధపడకు. ఆఫీసులో ఎక్కడికి బాగా అలసిపోయి ఇంటికి వచ్చినట్లే నీకు అలసిపోయి రావడం, ఇది చేయలేదని పోట్లాటలు చేయడం, తప్పే. ఆఫీసునించి ఇంట్లో శాంతి తీసుకోవాలి గదా! ఆ పత్రికా పఠనంలో అయినా శాంతి లభిస్తుందేమోకో ఇల్లలో న్యాయంగా అన్నీ పనులూ నువ్వే చేసుకోవాలి. ఎరిలిట్యాసిన ఎక్కడో తప్ప మగవాళ్లేం పెద్దగా పెట్టుకోరు.

మనవార్ కూలు వగైరాలు తోస్తే సత్యమైనవి దాచుకోరు. ఇలాగుకుంటూ కూర్చుకుంటూ మనమే పిల్లి తెచ్చుకుంటే పోయిందా

మరో రకంవారున్నారు. ఇంటిపనులన్నీ చేయడం వాదడం అన్నీ తామే చేసుకుంటూ—భార్యకి పెద్దంటా అన్నీ తామే చేసుకుంటూ పంటా రు గొప్పకోసం. అలాంటప్పుడు అవసరమైనప్పుడు సమయాలలో పిలిచినా ఇక వారు రారు. కావురానిక చిన్న కత్తులో, భయంతోనో, భక్తితోనో, ప్రేమతోనో మరేకారణంతోనైనాసరియండి, టాల్ పేస్టు దగ్గిర పంచి భర్తకిందిం అన్నీ అపార్ట్ చెడుతుంటారు. ఆ తర్వాత ఒకరిద్దరు పిల్లలు కలిగే సరికి పీటన్నిటికీ స్టప్పిస్తాలకి, పిల్లలతోడు కోళిరా, అన్ని అందించాలా? ఒకపని అందుకోరు, అంటూ ఎదురు తిరుగుతారు కొంతమంది సతీపుంగవులు.

సుఖానికి అలవాటుపడి వల్లి స్వయంగా చేసుకోవాలంటే వాళ్లకి చిరాకు, పరాకులు రావచ్చును. అర్థం చేసుకోగలవారైతే సర్దుకుపోగలరు. అలాగే సహనం, పేరుపుతిరగ్గాపున్న భార్యలు కావురానికివచ్చిన తొలిరోజుల్లోనే ఎల్లగారు పిల్లలు పుట్టినా, భర్తకన్నీ అవర్చి పెట్టుకుంటూ ఆనందంపడవచ్చు. ఏదైనా వారి స్థితులనుబట్టి వారిపరిపాలన్ని వస్తుంది ఒక్కో సారివారి.

భార్యలకి వంట నేర్పిన మగవారు కూడా వున్నారు కొందరు.

అన్నీ ఎవులూ చేసుకుంటూ, వంటలో సాయంచేస్తూ కలిసి కాపురం వుండే మగవారిని వారి "ఆడారితనం" అలా అన్నిపనులూ నేనే చేస్తాడేం?అవిడగారేం చేస్తుంది? రాజగారితిని తిరుగుతుందా" అని అక్షేపించే సోదరి మణులూవున్నారు.

అంచేత చేసినా తప్పే, చేయకపోయినా తప్పే—అదే పరిస్థితులంటే కష్టం.

ఏది ఏమైనా, భార్యకి సాయపడే భర్తల కంటే దూరంగా వుండేవారే ఎక్కువ మందిలో.

తనతండ్రి ఇంటిపనులో తన తల్లికిసాయపడ్డం చూడలేదు. కనుక తనకి భార్యకుసాయం చెయ్యరాదనేనియమంలేదుకదా!

కాఫీ, టి కలపడం ఎలాగో కూడా తెలియని భర్త, భార్యపంటల్ని విమర్శించడం అంతసులభమేకదు. గృహిణిభర్త స్వభావాన్ని బాగా అర్థంచేసుకోవలసి వస్తే, కంటపడ్డ పురుషులకి చంటి పిల్లల్ని చేరదీయడం ఇష్టం వుండదు. ఎత్తుకోవడంరాక, బట్టలుగట్టి బుజాన్నారినిధుంటోనో: దాన్నిపనుల గండకున్న లాభంవుండదు. చెయ్యమని పురమాయించడం కంటేతోస్తే చేయించుకోవడం లేకపోతే పెద్దలకుండా రాకోవడం, పుత్తపుపెట్టడం.

ఏది ఏమైనా వంటావార్పూ, పిల్లల సంరక్షణపగ్గాలు ఆడవాళ్ల పనులుగాని మనవాళ్ల పనులుకావు. సాధారణంగా వప్పుకోకపోయినా పిలలు ఏడుస్తూంటే ఎత్తుకు లాలించడం, నిద్రపుచ్చడం చేస్తూనే వుంటారు. మాటకి కోటికి ఒకరిద్దరుతప్ప.

మావారు పిలలు పాడుతూంటే వారు పిల్లలు చక్కగా నిద్రపోతారు.

శ్రీ వారిమగారి చెప్పుకున్నా కొందరు తప్పుపడుతూ వుంటారు.

శ్రీవారులంటే పురుషులకు ప్రతినిధి, శ్రీవారి చిందులంటే, భిన్న స్వభావాలు గల పురుషులందరూ తప్పులు చిరపట్ల ఎత్తి చూపినా, వారి మంచితనాన్ని విధిగా తప్పనిసరిగా ప్రదర్శించకపోయినప్పటికీ ఇలా మంచిని ప్రశంసించి, ఇదు చిద్విలాసంతో కులకు గా పిల్లల్ని భుజంతో నేర్పి వారి చిందులు దాస్తుంటారు.

ఏదో! ఇంతకీ మనుష్యుల మాటల్లో, చెప్పినంటావా: వారికి శీలి వారికి: అంతేకదా"., అన్నట్లు స్వాతంత్ర్యం శాస్త్రాలు.

శ్యామల వెళ్లిపోయాక నేను మళ్లీ ఇంటపనుల్లో మునిగిపోయాను.

అపూర్వమైన అద్భుత నిర్మాణం

(5 వ పేజీ తరువాయి)

లేదు. ఇతర విశ్వవిద్యాలయాలలోని విద్యావ్యాసంగం సిద్ధాంతాల మీద కాక పరిమితం జీవితరంగంలో వాటి ఆచరణకు సంబంధించిన పరిశోధనల కనుక తావు లేదు. ఆలోవిల్ విశ్వవిద్యాలయానికి ఆ ఖర్చుంది లేదు. దాని పరిశోధనలకు పట్టణమంతా ఒక ప్రయోగశాల కాబోతున్నది. ఆలోవిల్ పట్టణమంతా ఒక అంతర్జాతీయ విశ్వవిద్యాలయమే. విద్యార్జనకూ జీవితానికీబుద్ధ అనుచు విభాగం లేదు. విద్యావ్యాసపు విస్తరణమే జీవితం. జీవితమంతా విద్యాభ్యాసమే. సర్వవిధా ఆచరణరూపమైన ప్రయోగశాల, పరిశోధన ప్రక్రియ.

మానవ సమైక్యసాధనకు సంబంధించిన సాంఘిక విజ్ఞాన శాస్త్రంలో అపూర్వ పరిశోధనలు కొనసాగించి, ఈ విజ్ఞానపు మహోన్నతశిఖరాలకు రాచబాటలు వేయడం ఆలోవిల్‌లక్ష్యం. కనుకనే, భారత వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధన సంస్థ తన సాంఘిక విజ్ఞానశాస్త్ర పరిశోధనలకు ఆలోవిల్‌ను ఒక ముఖ్య కేంద్రంగా గుర్తించింది. బాలబాలికలను వారి వారి అభినివేశముల మార్గంలో స్వేచ్ఛగా వికాసంచెందజేయడమేకాక, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసపూర్వకమైన సంపూర్ణ వ్యక్తిత్వనిలవనమునకు సైతమూ దోహదంచేయు సంకల్పించి అన్ని రంగాలలోనూ అపూర్వపరిశోధనలు కొనసాగింపజేయునున్న ఆలోవిల్ విద్యా పథకమూ జీవితపథకమూ గూడ ఎంతటి మహోన్నతశిఖరాలనైనా అందుకోడానికి అవకాశమున్నది

ఆల్‌విల్ నిర్మాణం కోట్లకొలది ధన వ్యయంతో సాధించవలసిన పథకం. కాని, అన్ని దేశాలవారూ ఈ పథకమందు అభిమానం చేంచూపే అవకాశముప్పుదిగనుక, త్వరితగతిని పథకం క్రమవికాసంచెందడానికై అభ్యంతరముండదు. ధనరూపంలోనే కాక, వస్తురూపంలో సేవారూపంలో కూడ విరాళములను శ్రీఅరవింద సొసైటీ ఆపేక్షిస్తూవున్నది. ఆలోవిల్ పథకాని కొనగబడిన విరాళములకు ఆదాయపున్ను మినహాయింపుసౌకర్యాన్ని భారతప్రభుత్వం కల్పించింది. విదేశములనుండి వచ్చేవిరాళాలకుగూడ అవరోధాలను రిజర్వుబ్యాంకు పూర్తిగా తొలగించి వేసింది. 'పిండికొద్దీ రొట్టె'—అన్నట్టు, సాధన సామగ